
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

శుక్రవారం 3 జనవరి 2025

పంటలు ఎండిపోకుండా చూస్తా

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ 8

విద్యార్థులను చితకబాదిన పీఈటీ

● విచారణ చేపట్టిన గురుకుల డీసీవో

● ఇద్దరికి మెమోలు జారీ 6

సంఘాల ఆర్థిక పరిపుష్టితోనే సమర్థవంతమైన సేవలు

● అదనపు కలెక్టర్ బీఎస్ లత



సమావేశం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టితోనే రైతులకు సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. గురువారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సహకార సంఘాలు ఆర్థికంగా పరిపుష్టితో పాటు రైతులకు సేవలందించే దిశగా ఉండేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి సీహెచ్ మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాం చందర్, నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు



● సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీకి సర్కారు యోచన

● ప్రభుత్వ ప్రకటనతో అన్నదాతల్లో సంతోషం

అందించే పరికరాలు ఇవే...

- పవర్ టిల్లర్లు
- హార్వెస్టర్లు
- స్ప్రేయర్లు
- రోటోవేటర్లు
- మామిడి కాయలు తెంపే పరికరం
- పత్తితీత, గడ్డి కత్తి రింపు,
- మొక్కజొన్నలను ఒలిచే యంత్రాలు.



కంకులు పట్టే యంత్రం

జగిత్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): యాంత్రీకరణ పథకం పునరుద్ధరించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ట్రాక్టర్లు, ఇతర పరికరాలతోనే సాగు చేసేందుకు రైతన్నలు ఆసక్తి చూపుతున్నారు. కూలీల సమస్యను అధిగమించడంతో పాటు పనులు త్వరగా పూర్తయ్యేందుకు ఈ ప్రక్రియ దోహద పడుతుందని అన్నదాతలు అంటున్నారు. వ్యవసాయ యంత్రాలపై రాయితీ ఇస్తామన్న సర్కార్ ప్రకటనతో వారికి ఊరట లభించినట్లయింది. ఈ యాసంగి సీజన్ నుంచే ప్రారంభిస్తుండడం శుభపరిణామంగా భావిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు. 3.50 లక్షల మంది రైతులుండగా సుమారు 6.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతున్నాయి. వివిధ పంటల సాగుకు యంత్ర పరికరాలు అవసరమవుతుంటాయి.

గతంలో అందించి..

వ్యవసాయ యాంత్రీకరణ (ఫాం మెకనైజేషన్) పథకంలో భాగంలో గతంలో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయయంత్ర సామగ్రి అందజేశారు. ముఖ్యం గా రోటోవేటర్, మూడు కాళ్ల నాగళ్లు, రొప్పు ఆఫ్ కేజ్ వీళ్లు (సగం దమ్ము చక్రాలు) చిన్న స్ప్రేయర్, పెద్ద స్ప్రేయర్, పురుగు మందు పిచికారి చేసే డబ్బాలు గతంలో 50 శాతం రాయితీపై అందుబాటులో ఉండేవి. రైతులు వీటిని కొనుగోలుచేసి సేద్యం చేసేవారు. ప్రతి వ్యవ సాయ కార్యాలయాల వద్ద అవి ఎప్పుడు సిద్ధంగా ఉంచేవారు. ట్రాక్టర్లు ఉన్న రైతులు వీటిని తీసుకెళ్లే వారు. తరువాత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా నిలిపివేశారు. ఇపుడు తిరిగి అందించాలని నిర్ణయించారు.

ఎక్కువ ధర చెల్లించి....

జిల్లాలో ప్రతి గ్రామంలో దాదాపుగా పది ట్రాక్టర్లు ఉన్నాయి. సేద్యం పనులకు వీటినే వాడుతున్నారు. ప్రభుత్వం సుమారు అయిదేళ్ల నుంచి రాయితీని నిలిపివేశాక, ప్రయివేటుగా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో చాలా మంది రైతుల వద్ద పరికరాలున్నాయి. ముఖ్యంగా రోటోవేటర్లు, దమ్ము చక్రాలు, మందు పిచికారి చేసే స్ప్రేయర్లు ఉన్నాయి. రాయితీలపై లభిస్తే చాలా మంది కొనుగోలు చేసే అవకాశం ఉంది.

(తరువాయి 8వ పేజీలో)

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

● ఎస్పీ అశోక్ కుమార్



హోంగార్డును సన్మానిస్తున్న ఎస్పీ

జగిత్యాల క్రైం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) :ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పోలీస్‌శాఖలో హోంగార్డుగా 36సంవత్సరాలు విదులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కాంతయ్యను బుధవారం ఎస్పీ అశోక్‌కుమార్ పోలీస్ ప్రధానకార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు, ఆర్ఐలు రామకృష్ణ, కిరణ్‌కుమార్, వేణు తదితరులు ఉన్నారు.

ఇళ్ల మధ్య విద్యుత్ లైన్‌ను తొలగించండి

● అధికారులకు కాలనీవాసుల వినతి



ఎస్ఈకి వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

రాయికల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చిన్న జీయర్ ట్రస్ట్ వెనకాల ఉన్న ఇళ్ల మధ్య ఉన్న కరెంట్ లైన్‌ను తొలగించాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి గురువారం కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. సుమారు 45 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూములుగా ఉండేవని, అప్పుడు వీటి మధ్యలో నుంచి కరెంట్ లైన్ వేశారన్నారు. తర్వాత కొంత కాలానికి ఆ లైన్ మూసివేశారని, కానీ కరెంట్ స్తంభాలు అలాగే ఉంచారని పేర్కొన్నారు. ఇప్పుడు కరెంట్ లైన్‌ను మళ్లీ పునరుద్ధరించి ఫిల్టర్‌బెడ్‌కు కరెంట్‌ను తీసు కువెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమ ఇళ్లకు అవరోధంగా ఉన్న కరెంట్ లైన్‌ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఇళ్ల యాజమానులు బత్తిని నర్సయ్య, పారిపెల్లి గంగారాం, అంజయ్య, రాజు, భూమయ్య, పవన్, గంగపోచయ్య, రాజన్న, సోమయ్య, లింబాద్రి పాల్గొన్నారు.

ప్రధాన ఆస్పత్రిలో పనులు పూర్తి చేయాలి

వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

జగిత్యాల అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) ప్రధాన ఆసుపత్రిలో శానిటేష న్, కలర్స్ సోమవారం నుంచి ఈ నెల లాస్ట్ వరకు పూర్తి చేయాలని అధి కారులను కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల ప్రధానాసుపత్రి సూ పరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపల్‌లతో కలెక్టర్ గురువారం సమీక్ష స మావేశం నిర్వహించారు. ఎమర్జెన్సీ వార్డులలో ఆక్సిజన్ పైప్ లైన్స్ అందే వి ధంగా ఏర్పాటు చేయాలన్నారు. నర్సింగ్, పారామెడికల్ సిబ్బందికి బయో మెట్రిక్ తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూపరింటెండెంట్, వైద్య క ళా శాల ప్రిన్సిపల్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌ తం రెడ్డి, ప్రిన్సిపల్ సైఫ్ ఖాద్రీ, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సుమన్, ఆర్ ఎం వోలు ఎండి యాకూబ్, విజయ్‌రెడ్డి, నవీన, డీసీహెచ్ఎస్ డాక్టర్ రామ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్లకు సత్వర ప్రయోజనాలు

జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా

జగిత్యాల అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్లకు సత్వర ప్రయోజ నాలు అందిస్తున్నామని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్త న్నామని జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా అన్నారు. గురువారం పెన్షనర్స్ అ సోసియేషన్ సభ్యులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షనర్ల సమ స్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలు పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వివరించగా సానుకూలంగా స్పందించారు. అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీలను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటీవో మధు కుమార్, ఎస్‌టీవో గణేష్, రవి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బొల్లం విజయ్, ఎండీ యాకూబ్, వెలుముల ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం, బి.రాజేశ్వర్, గంగాధర్, ఎండీ యాకూబ్, శివానందం, కరుణశ్రీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రి బాయి పూలే జయంతి

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ప్రభుత్వం

జగిత్యాల అర్బన్, జనవరి 2 (ఆంధ్ర జ్యోతి) మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూ లే పుట్టినరోజును రాష్ట్ర మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా రాష్ట్ర ప్ర భు త్వం గురువారం ప్రకటించింది. ఈ మేరకు సావిత్రిబాయి పూలే పుట్టిన రోజై న జనవరి 3వ తేదీని ఇకపై మహిళా ఉపాధ్యా యుల దినోత్సవంగా ప్రకటి స్తూ ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి గురువారం జీవో జారీచేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రి భాయి పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించాలని పేర్కొన్నారు.

రోళ్లవాగును మరో కాళేశ్వరంగా మార్చారు

● కమీషన్లకు ఆశపడి డబ్బులు దోచుకోవడానికే రీడిజైనింగ్

● ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

బీర్‌పూర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం రోళ్ల వాగును మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చిందని, కమీషన్లకు ఆశపడి డబ్బులు దోచుకోవడానే రీడిజైనింగ్ పేరు తెరపైకి తెచ్చారని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గోదావరి లిఫ్ట్‌పై ఆధారపడి సుమారు 15వేల ఎకరాలకు పైగా పంట సాగుచేస్తున్నారన్నారు. కొన్ని అనుకోని పరిస్థితుల కారణంగా గోదావరిలో నీరు తగ్గి పోవ డంతో సాగుకు ఇబ్బంది కలుగుతుందని రైతులు తమ దృష్టికి తేవడంతో రోళ్లవాగు ప్రాజెక్ట్‌ను పరిశీలించామన్నారు. ఈ సమస్యను ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఒక్క టీఎంసీ నీటినీ విడుదల చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రోళ్ల వాగు విషయంలో ఇరిగేషన్, ఫారెస్టు అధికారులు, కాంట్రాక్టర్ మధ్య సమన్వయం లేక పోవడం వల్లే కొంత సమస్య ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు వ్యక్తిగత ఎజెండా పెట్టుకొని 60 కోట్లతో ప్రాజెక్టును ప్రారంభించి దాన్ని 140 కోట్లుకు పెంచి మరో కాళేశ్వరం ప్రాజెక్ట్‌గా మార్చారన్నారు. డబ్బులు దోచుకోడానికి తప్ప ప్రాజెక్టును పూర్త చేసి రైతులుకు సాగు నీరు అందించాలన్న గత ప్రభుత్వ పాలకులకు లేదన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఇబ్బందులకు గురి కాకుండా ప్రాజెక్టు నుంచి తాత్కాలిక ప్రాతిపదికన నీరు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ రోళ్లవాగు ప్రాజెక్టు సామర్థ్యం పెంచాలనుకున్నప్పుడు దానికి సంబంధించి ఫారెస్టు నుంచి అనుమతి పొందడానికి ప్రతిపాదన ఎస్టిమేట్ పొందుపరచాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రతిపాదన ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లామన్నారు. ప్రత్యామ్నాయ ల్యాండ్ సమకూర్చడానికి కలెక్టర్ పరిశీలిస్తున్నారని తెలిపారు. అనంతరం చిన్న కొల్వాయి గ్రామంలోని ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే సమయంలో చిన్న కొల్వాయి పాఠశాలలో మధ్యహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మన్ రావ్, కొల్వాయి సింగిలివిండో చైర్మన్ నవీన్ రావ్, ధ్మపురి నాయకులు చిల్ముల లక్ష్మన్, ధర్మపురి మండల కాంగ్రెపార్టీ ఉపాధ్యక్షులు కోల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి):అభివృద్ధి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూ రి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లోని అన్ని వార్డులలో, నూకపల్లి వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మిషన్ భగీరథ, అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న పలు అభివృద్ధి పనులపై సంబందిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడారు. పనులను త్వరితగతిన ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తేవాలని సూచించారు. రానున్న వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, పబ్లిక్ హెల్త్ డీఈ సంపత్ రావు, శేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల: కలెక్టర్ సత్య ప్రసాద్‌ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిశారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం పురస్కరించుకొని కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.

గురుకులాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను జిల్లా వైద్య శాఖ అధికారులు ఆకస్మికంగా సందర్శించారు. గురుకులంలోని విద్యార్థులు చర్మ వ్యాధులతో బాధపడుతున్నరనే సమాచారం మేరకు గురువారం సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. మందులు అందజేశారు. చలికాలంలో జరుగుతున్న మార్పులతో పలు సమస్యలు ఉంటాయని, చలికి విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ప్రసాద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందమైన బొమ్మలు.. ఆడుకుంటూ చదువులు..

● ఆకర్షణీయంగా మారిన అంగన్‌వాడీ కేంద్రాలు



పాఠాలు బోధిస్తున్న అంగన్‌వాడీ టీచర్



బొమ్మలతో అందంగా తయారు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు



జగిత్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల బడికి అందమైన బొమ్మలను వేశారు. వాటిని చూడగానే ఆకట్టుకునేలా మంచి రంగులు అద్దారు. కూరగాయలు, జంతువులు, ఆట వస్తువులు, ఇలా ఎన్నో రకాల బొమ్మలను పాఠశాలలోని గోడలపై వేసి చిన్నారులకు తేలికగా అర్థం అయ్యేలా బోధిస్తున్నారు అంగన్‌వాడీ టీచర్లు. బడికి అనగానే చిన్నారులు ఏడవడం, పోనంటూ మారాం చేయడం మామూలే. అయితే అన్ని బడుల్లాగా కాకుండా కాస్త భిన్నంగా ఉండేలా పిల్లలు బడికి అలవాటు కావడానికి జగిత్యాల జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కొన్ని కేంద్రాలను మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చారు. జిల్లాలో జగి త్యాల, మల్యాల, మెట్ పల్లి, ధర్మపురి ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉండగా, ఆయా ప్రాజెక్టల పరి ధిలో 1033 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. నాలుగు ప్రాజెక్టల పరిధిలో ఒక్కో ప్రాజెక్ట్‌లో ఉన్న కొన్ని అంగన్‌వాడీ సొంత భవనాలను ఎంచుకుని వాటిని అత్యున్నత కేంద్రాలుగా తీర్చిది ద్దారు. జిల్లాలో 30 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేయగా, ఆయా అంగన్‌వాడీ కేంద్రాలను అందమైన పెయింటింగ్‌లు వేసి ఆకట్టుకునే బొమ్మలను చిత్రీకరించారు. బొమ్మలతో పాటు తెలుగు వర్ణమాల, ఇంగ్లీష్ అక్షరాలు వీటితో పాటు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆట వస్తువులను చిత్రీకరించి వాటిపై తెలుగులో ఇంగ్లీష్‌లో పేర్లను రాశారు. చిన్నారులకు బొమ్మలను చూపిస్తూ ఆట, పాటలతో చదువులు నేర్పిస్తున్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ ప్రత్యేకంగా వీటి కోసం విడుదల చేసిన రూ.12 లక్షల నిధులను వినియోగించి అంగన్‌వాడీ కేంద్రాలను సుందరంగా మార్చినట్లు జిల్లా సంక్షేమ అధికారి నరేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

ఎలిగేడు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన అట్టేపల్లి లక్ష్మి(70)అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందింది. డిసెంబరు 27న ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి వృద్ధురాలిపై దాడిచేసి మెడలో ఉన్న 3తులాల పుస్తెలతాడు ఎత్తుకెళ్లారు. ఆ సమయంలో వృద్ధురాలిని కొట్టి గొంతు నులిమి గాయపరచగా స్పృహ కోల్పోయి కిందపడిపోయింది. గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె బుధవారం రాత్రి మృతిచెందింది. దీనిపై సుల్తానాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోలంపల్లిలో..

తిమ్మాపూర్: మండలంలోని పోలంపల్లిలో ఆత్మహత్యాయత్నం చేసిన ఓ వివాహిత గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఎల్ఎండీ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధిపేట జిల్లా, కోహెడ మండలం, వరుగోలు గ్రామానికి చెందిన బొంగొని రమ్య(25)కు మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌తో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి 14నెలల బాబు ఉన్నాడు. అయితే గ్రామంలోని కొందరు తనను సూటిపోటి మాటలు అంటున్నారని రమ్య మానసికంగా కలత చెందింది. గత నెల 31న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఈ నెల 1న మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివేక్ తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



అనూష(ఫైల్)

ఇల్లంతకుంట, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాచారం గ్రామానికి చెందిన జక్కుల అనూష (18) అనే ఇంటర్ విద్యార్థిని అనారోగ్యంతో ఉరివేసుకొని గురువారం ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థుల వివరాల ప్రకారం అనూష బద్దనపెల్లిలోని గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కొంతకాలంగా అనారోగ్యం బారినపడిన అనూష మూడు రోజుల క్రితం ఇంటికి వచ్చింది. గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని మృతిచెందింది. అనూష మృతిపై కుటుంబీకులు ఫిర్యాదు ఇవ్వలేదని, మృతదేహాన్ని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

యువతిపై లైంగిక దాడికి యత్నం

● ఇద్దరు బీహార్ యువకుల అరెస్ట్

కథలాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సిరికొండకు చెందిన 21 ఏళ్ల యువతిపై బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు లైంగిక దాడికి యత్నించినట్టు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. గ్రామ శివారుల్లో ఉన్న రైస్‌మిల్లుల్లో పనిచేస్తున్న వికాస్, అరుణ్ అనే యువకులు గ్రామంలోకి బుధవారం రాత్రి వచ్చి యువతిని ఇంట్లోంచి లాగి లైంగిక దాడికి యత్నించారు. బాధిత యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇద్దరిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వివరించారు.

మోసం చేసిన వ్యక్తి రిమాండ్

వేములవాడ రూరల్, జనవరి 2(ఆంధ్ర జ్యోతి): మోసపూరితంగా తన అకౌంట్లోకి డబ్బులు పంపించుకున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాదాసు మంజుల కొడుకు విజయ్ బతుకుదెరువుకోసం గల్ఫ్ వెళ్లి గత జూలై 7వ తేదీన అక్కడే ఉరివేసు కుని చనిపోయాడు. అతడి మృతదేహాన్ని మంజుల మరిది ప్రసాద్ స్వగ్రామానికి తీసుకువచ్చాడు. చనిపోయిన విజయ్ పనిచేసే కంపెనీ వారు ఇన్సూరెన్స్ డబ్బులను సెప్టెంబరులో మంజుల అకౌంట్లో జమ చేశారు. డబ్బులు అవసరమున్నాయని మంజుల అదే గ్రామానికి చెందినలక్కె మధుకు తెలపగా వేములవాడలోని ఎస్బీఐ బ్యాంకుకు వెళ్లారు. కొన్ని పేపర్లమీద సంతకాలు తీసుకున్న మధు లక్ష రూపాయలు డ్రా చేసి మంజులకు ఇచ్చాడు. రెండు లక్షల 50వేల రూపాయలు తన అకౌంటు నుంచి లక్కె మధు అకౌంటులోకి వెళ్లాయని బ్యాంకు అధికారుల ద్వారా మంజుల తెలుసుకుంది. ఈ విషయమై లక్కె మధును మంజుల అడుగగా నీ కొడుకు శవాన్ని గల్ఫ్‌నుంచి తీసుకురావడానికి ఖర్చు అయ్యాయని అందుకే తీసుకున్నట్లు బదులిచ్చాడు. తనకు తెలవకుండా మోసపూరితంగా మధు అకౌంటులోకి డబ్బులను పంపించుకున్నాడని రూరల్ పోలీస్ స్టేషన్‌లో మంజుల ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన అనంతరం మధును రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

మావోయిస్టు పార్టీలో కలకలం



కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల సహచరి తారక్క లొంగుబాటు

మల్లోజుల విప్లవ ప్రస్థానంపై మరోసారి చర్చ

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ భూపతి సహచరి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ తారక్క అలియాస్ సిడాం విమల అలియాస్ వత్సల మరి కొందరు మావోయిస్టులతో కలిసి బుధవారం గడ్చి రోలి పర్యటనకు వచ్చిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోవడం మావోయి స్టు పార్టీలో కలకలం రేపింది. ఈ అంశం పెద్దపల్లి జిల్లాలోనూ చర్చనీయాంశంగా మారింది. అనారోగ్య కారణాల వల్లనా, వయోభారం వల్ల లొంగిపోయారా అనే విషయం తెలియదు.

పీపుల్స్ వార్ పార్టీ ఉద్భవించిన నాటి నుంచే పెద్దపల్లి పట్టణానికి చెందిన మల్లోజుల సోదరులు కోటేశ్వర్ రావు, వేణుగోపాల్ రావు విప్లవాల బాట పట్టారు. మావో యిస్టు పార్టీ కేంద్ర కమిటీలో కీలక పాత్ర పోషించిన కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్ జీ, వేణు గోపాల్‌రావు అలియాస్ భూపతి తాడిత, పీడీత, గిరిజన, ఆదివాసీ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేశారు. 2011 నవంబర్ 24వ తేదీన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో జరిగిన ఎన్ కౌంటర్‌లో అసువులుబాసిన విష యం తెలిసిందే. 1983లో తొలి తరం మహిళగా పీపుల్స్‌వార్‌లో చేరిన తారక్క అలియాస్ సిడాం విమల వివిధ హోదాల్లో పీపుల్స్‌వార్‌లో, మావోయి స్టు పార్టీలో పని చేశారు. పార్టీలోనే మల్లోజుల వేణు గోపాల్‌రావును వివాహం చేసుకుని సహచరిగా ఉన్నారు.



మహారాష్ట్ర సీఎం ఎదుట లొంగిపోయిన తారక్క

మహారాష్ట్ర జిల్లా గడ్చిరోలి జిల్లాకు చెందిన తారక్క 1983లోనే అప్పటి పీపుల్స్ వార్‌లో చేరారు. 1986లో గడ్చిరోలి అహేరిలో దళ కమిటీ మెంబర్‌గా, 1987లో పెరిమెరి ఏరియా కమిటీ సెక్రెటరీగా కొనసాగారు. 2008లో సౌత్ గడ్చిరోలి డివిజన్ కమిటీ సభ్యురాలిగా, 2010 నుంచి 9వ కంపెనీలు, 2018 నుంచి రాహీ ఏరియాలో పని చేశారు. ఇటీవల దండకారణ్య కమిటీ స్పెషల్ కమిటీ సభ్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే డీకే వైద్య బృందానికి ఇన్‌చార్జీగా కూడా పని చేస్తున్నారు. తారక్కపై మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు కోటి రూపాయలకు పైగా రివార్డులు ప్రకటించాయి. 40 ఏళ్లకు పైగా మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న తారక్కపై 170కి పైగా కేసులు నమోదు కావడం గమనార్హం.

మల్లోజుల వేణుగోపాల్ సహచరిగా ఉన్న తారక్క తెలంగాణ ప్రాంతంలో పార్టీ కార్యకలాపాల్లో పెద్దగా పాల్గొన లేదని తెలుస్తున్నది. మల్లోజుల సోదరులు సైతం ఎక్కువగా మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్, అబుజ్‌మడ్ ఏరియాల్లోనే పని చేశారు. కొంతకాలంగా మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ సహచరి ప్రభుత్వానికి లొంగిపోతున్నట్లుగా దండకారణ్యంలో ప్రచారం జరిగింది. అనూహ్యంగా తారక్క లొంగిపోవడం పార్టీని కలవరానికి గురి చేసింది. అయితే తారక్క సహా లొంగిపోయిన 11 మందిని పోలీసులు పట్టుకున్నారా లేక వాళ్లే నేరుగా లొంగిపోయారా అనే అంశంపై చర్చ జరుగుతున్నది. తారక్క 60 ఏళ్ల వరకు ఉంటారని అంచనా. తారక్క లొంగుబాటుతో మరొక్కసారి పెద్దపల్లి జిల్లా తెరపైకి వచ్చింది. మల్లోజుల సోదరుల విప్లవ ప్రస్థానాన్ని ఉద్యమ కారులు, మాజీలు, వివిధ వర్గాల ప్రజలు నెమరు వేసుకుంటున్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

కథలాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోతారానికి చెందిన బత్తుల హరీశ్ అనే వ్యక్తికి చెందిన బైక్ చోరీకి గురైంది. ఇంటి గేట్ బయట నిలిపి ఉంచిన (టీజీ 21ఏ 2207) నంబర్ గల బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం ఎత్తుకెళ్లారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

బైక్ ఢీకొని జీపీ కార్మికుడికి గాయాలు

మల్యాల, జనవరి 2(ఆంధ్రజ్యోతి): మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ, బ్లాక్ చౌరస్తా ప్రాంతంలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుడు బోనాల మల్లేశంను ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. సైకిల్‌పై వెలుతున్న మల్లేశంను వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొనడంతో బుజంకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. చికిత్స కోసం మల్లేశంను కరీంనగర్‌కు తరలించారు. బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

గొల్లపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : గొల్లపల్లి నల్లగుట్ట సమీపంలో జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారి పక్కన ఆగిఉన్న టాటా ఏస్ వాహనాన్ని ద్విచక్రవాహనం ఢీకొట్టిన సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని శంకర్రావు పేట గ్రామానికి చెందిన రొడ్డ సత్తయ్య (50) గురువారం పనులు ముగించుకుని గొల్లపల్లి మండల కేంద్రం నుంచి తన ద్విచక్రవాహనం పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో నల్లగుట్ట సమీపంలోని మూల మలుపు వద్ద నిలిపి ఉన్న టాటా ఏస్ వాహనాన్ని ప్రమాదవశాత్తు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సత్తయ్య తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్సల నిమిత్తం 108 లో జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు కరీంనగర్ అసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూరు గ్రామానికి చెందిన చీకట్ల నరేష్ (34) అనే హమాలీ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. కరీంనగర్ శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద డిసెంబరు 23న నరేష్ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కరీంనగర్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

లారీని ఢీకొన్న పాల వ్యాన్

● డ్రైవర్‌కు గాయాలు



శంకరపట్నంలో లారీని వెనుక నుంచి ఢీకొన్న పాల వ్యాన్

శంకరపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండల కేంద్రంలో లారీని పాల వ్యాన్ ఢీకొట్టింది. హుజూరాబాద్‌కు చెందిన నాగార్జున డెయిరీ పాల వ్యాన్ కరీంనగర్ వైపు వెళ్తోంది. కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై శంకరపట్నంలోని కేడీసీసీ బ్యాంకు సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి పాల వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో పాల వ్యాన్ డ్రైవర్‌కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

విద్యార్థులను చితకబాదిన పీఈటీ

● విచారణ చేపట్టిన గురుకుల డీసీవో ● ఇద్దరికి మెమో జారీ

మెట్‌పల్లి టౌన్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులను పీఈటీ ప్రశాంత్ చితకబాదారు. ఉదయం వ్యాయామం చేసేందుకు విద్యార్థులు నిద్ర లేవలేదు. దీంతో పీఈటీ ప్రశాంత్ విద్యార్థులను ఇనుప స్కేల్‌తో కొట్టడంతో వీపు, చేతులు, ముఖాలపై దద్దులు వచ్చాయి. విద్యార్థులు ఏడ్చినా వినిపించుకోకుండా పీఈటీ కొట్టినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు సాయంత్రం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను తీసికెళ్లారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియడంతో డీసీవో సుష్మిత గురువారం పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను విచారించారు. పీఈటీ ఏ కారణం చేత కొట్టాడని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఈటీ ప్రశాంత్‌ను, మహిళా ఉపాధ్యాయురాలిని విచారించారు. చితకబాదిన ఇద్దరికీ మెమోలు జారీ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధిరులకు నివేదిక పంపారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ జుబేర్‌ను పాత్రికేయులు ప్రశ్నించగా మౌఖిక అదేశాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం.. అంగన్‌వాడీ టీచర్ తొలగింపు

ఎల్లారెడ్డిపేట, జనవరి 2(ఆంధ్రజ్యోతి): విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లోని అంగన్‌వాడీ టీచర్ భవానిని విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నామని సిరిసిల్ల సమగ్ర శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమారాణి ఈ నెల 31న జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్నారు. గ్రామంలోని బెస్త నరేశ్ కుమారుడు సిద్ధార్థ్ ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తుంటాడు. అంగన్‌వాడీ టీచర్ భవాని పౌష్టికాహారం, ఉడబెట్టిన గుడ్లు ఎందుకు ఇవ్వడం లేదని చిన్నారి తండ్రి నరేశ్ ప్రశ్నించడంతో వారితో దురుసుగా వ్యవహరించారు. అంతటితో ఆగని టీచర్ నరేశ్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ విషయంపై నరేశ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్ జరిగిన సంఘటనపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకుండా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి చిన్నారి తండ్రి నరేశ్‌పై కేసు నమోదు చేశారని అధికారులు కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అంగన్‌వాడీ టీచర్ భవానిని విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు సిరిసిల్ల సమగ్ర శిశు సంక్షేమశాఖ అధికారి ఉమారాణి ఉత్తర్వులు జారీ చేశారు.

సమగ్ర ఎరువుల వాడకంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రైతులు సమగ్ర ఎరువుల వాడకంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి జొన్నలవాడి భాగ్యలక్ష్మి అన్నారు. హుజూరాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలోని పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో సమగ్ర ఎరువుల వాడకంలో కాంప్లెక్స్ ఎరువులు 20:20:0:13 వాడకూడదని దీనిలో 13 శాతం గంధకం వలన పంటపై సల్ఫైడ్ ప్రభావంతో పంట దెబ్బతింటుందన్నారు. రైతులు అధిక ధర ఉందని, పొటాష్ వాడకం తగ్గించారని, నాటు వేసిన 30 రోజుల లోపు పొటాష్ వేయాలని తెలిపారు. ఒకే వరి పంట పండించే పొలాల్లో రైతులు ప్రతి యాసంగిలో జింక్ సల్ఫేట్‌ని ఎకరాకి 20 కిలోలు ప్రధాన మడిలో అఖరి దమ్ములో తప్పక వేయాలన్నారు. నాటు వేసే ముందు నారు, ఆకు కొనలు కత్తిరించి నాటాలన్నారు. పంటల నమోదు ప్రక్రియలో ఏఈవోలు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా వివరాలు తెలియజేయాలన్నారు. దీని ఆధారంగానే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

హమాలీ మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శర్మనగర్‌కు చెందిన హమాలీ కార్మికుడు బింగి శివ(58) గురువారం ఉదయం శనివారం మార్కెట్ వద్ద మృతిచెంది ఉన్నట్లు కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు. ఉదయం 3 గంటల సమయంలో శివ ఒక కిరాణం షాపు వద్ద పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా వారు వచ్చి పరీక్షించి మరణించినట్లు నిర్ధారించారని తెలిపారు. రెండేళ్లుగా తాగుడుకు బానిసగా మారిన శివ సరిగా ఇంటికి వెళ్లకుండా మార్కెట్‌లోనే ఉంటున్నాడని, అతిగా మద్యం సేవించి మృతిచెంది ఉంటాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉప కాలువలో బ్రిడ్జి నిర్మాణ పనులు

● నీళ్లు నిలిచి కాలువ తెగే ప్రమాదం ● ఆందోళనలో రైతులు



కాలువలో నిండుగా ప్రవహిస్తున్న ఎస్సారెస్పీ నీరు



కాలువలో కొనసాగుతున్న బ్రిడ్జి పనులు

శంకరపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కాకతీయ ప్రధాన కాలువ నుంచి శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలకు నీరందించే డీబీఎం-13 ఉప కాలువలో నేషనల్ హైవే అథారిటీ వారు బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారు. ఇందుకు కాలువలో ఇనుప సపోర్టులు ఏర్పాటు చేశారు. డీబీఎం-13కు నీరు విడుదల చేయడంతో బ్రిడ్జి నిర్మాణానికి ఏర్పాటు చేసిన ఇనుప సపోర్టులు నీటి ప్రవాహానికి అడ్డుగా మారింది. దీంతో కాలువ గట్టు తెగిపోయి కొత్తగట్టు గ్రామ శివారులోని రైతుల పొలాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువలో చెత్తా చెదారం పేరుకుపోయి నీరు కిందికి వెళ్లడం లేదని వారు పేర్కొంటున్నారు. ఈ విషయంపై డీఈఈ కవితతో మాట్లా డగా సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకోవాలని నేషనల్ హైవే అథారిటీకి సూచించినట్లు తెలిపారు. లేని పక్షంలో కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఏర్పాటు చేసిన నిర్మాణాలు తొలగించాలన్నారు. సిబ్బందిని పంపించి కాలువ గట్టుకు ప్రమాదం జరగకుండా చూస్తామని పేర్కొన్నారు.

పట్ట పగలు వెలుగుతున్న వీధిదీపాలు

● పట్టించుకోని ప్రత్యేకాధికారులు

మానకొండూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారం గ్రామంలో పట్టపగలు వీధిదీపాలు వెలుగుతున్నాయి. వాటర్‌ప్లాంట్ ఏరియాలో 24 గంటలు వీధిదీపాలు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రామ పంచాయతీకి విద్యుత్ బిల్లుల భారం పడుతోంది. మరికొన్ని వీధుల్లో పంచాయతీ సిబ్బంది వీధి దీపాలు వేయక పోవడంతో కాలనీవాసులు వేసుకుంటున్నారు. సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు.



అన్నారంలో పగటిపూట వెలుగుతున్న వీధిలైటు

తోటి విద్యార్థినికి న్యూ ఇయర్ విషెస్ చెప్పినందుకు దాడి

● అవమానంతో పదోతరగతి విద్యార్థి ఆత్మహత్య



శివకిషోర్ (ఫైల్)

గంభీరావుపేట జనవరి 2 (ఆంధ్రజ్యోతి) తనతో చదువుకుంటున్న ఓ అమ్మాయికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థిపై ఆమె బంధువులు దాడి చేయగా అవమాన భారంతో ఆ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని మల్లారెడ్డిపేటలో బుధవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన చింతకింది శివకిషోర్ (16) అనే విద్యార్థి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్నాడు. అదే పాఠశాలలో చదువుకుంటున్న ఓ విద్యార్థినికి కొత్త సంవత్సరం సందర్భంగా శివ కిషోర్ శుభాకాంక్షలు తెలిపాడు. దీంతో అమ్మాయి తరపు బంధువులు శివకిషోర్‌ని పిలిపించుకొని దాడికి పాల్పడ్డారు. శివకిషోర్ అవమాన భారంతో ఇంటికి వచ్చి జరిగినదంతా తల్లి సునీతకు చెప్పాడు. అంతలోనే ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని గడియ పెట్టుకున్నాడు. కొడుకు బయటకు రాకపోవడంతో తల్లి ఆందోళన చెంది ఇరుగు పొరుగు వారిని పిలిచింది. ఎంత పిలిచినా శివకిషోర్ బయటకు రాకపోవడంతో తలుపులను పగలగొట్టి లోనికి వెళ్లారు. అప్పటికే శివకిషోర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన తెలిసి అమ్మాయి కుటుంబసభ్యులు పారిపోయినట్లు సమాచారం. అమ్మాయితో మాట్లాడినందుకు తన కొడుకుని కొట్టి, చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తల్లి సునీత పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మృతుడు శివకిషోర్ తల్లి సునీత గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

రామగుండం కార్పొరేషన్‌లో కార్మికులకు అందని బెల్లం

● గుట్టు చప్పుడు కాకుండా తరలించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ ● గుడుంబా వ్యాపారులకు చేరినట్టు ఆరోపణలు

కోల్‌సిటీ, జనవరి 2(ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కోసం ఇవ్వాల్సిన బెల్లాన్ని పారిశుద్ధ్య విభాగం అధికారులు కార్మికులకు పంపిణీ చేయకుండా అమ్ముకున్న ఉదంతం రామగుండంలో వెలుగు చూసింది. కార్మికులకు పంపిణీ చేయాల్సిన బెల్లాన్ని రెండు రోజుల క్రితం కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఒకరు అమ్ముకునట్టు తెలిసింది. ఆటోలో బెల్లం తరలించినట్టు సమాచారం. గోదావరిఖని సంజయ్‌గాంధీనగర్ సమీపంలో ఈ బెల్లం విక్రయాలు జరిపినట్టు చర్చ జరుగుతోంది. దుమ్ములో పనిచేసే కార్మికులు తినాల్సిన బెల్లాన్ని నాటుసారా తయారీదారులకు విక్రయించినట్టుగా తెలుస్తోంది. 2024ఆగస్టులో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పంపిణీ చేసేందుకు రూ.16లక్షలతో సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనె, బెల్లం కొనుగోలు చేశారు. సబ్బులు, నూనెను పంపిణీ చేసినా బెల్లాన్ని పంపిణీ చేయలేదు. బెల్లాన్ని కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలోనే నిల్వ ఉంచారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో దాన్ని అమ్ముకున్నట్టు తెలుస్తోంది.



ఆటోలో తరలిస్తున్న బెల్లం (ఫైల్)

దుకాణంలో అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న సిబ్బంది

మెట్‌పల్లి టౌన్, జనవరి 2(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న క్రేన్ సామగ్రి షాపులో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పారు. దాదాపుగా షాపులో ఉన్న సామగ్రి మొత్తం కాలిపోయింది. సుమారు 2.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. షాపు సమీపంలో చలిమంటలు కాగుతుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఫైర్‌స్టేషన్ అధికారి మల్లికార్జున్ యాదవ్, సిబ్బంది మధుకర్, చంద్రశేఖర్, మహర్షి, నవీన్ మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ప్రపంచ కప్ ఖోఖో క్రీడలకు టెక్నికల్ అఫీషియల్‌గా బాధ్యతలు



రవీందర్

కొడిమ్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని డబ్బుతిమ్మ య్యపల్లి గ్రామానికి చెందిన అనంతుల రవీందర్ ఫిజికల్ డైరెక్టర్‌కు ప్రపంచ కప్ ఖోఖో క్రీడలకు టెక్నికల్ అఫిషియల్‌గా ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాధ్యతలను ఇటీవల అప్పగించింది. రవీందర్ ప్రస్తుతం సారం గాఫూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఖోఖో ఫెడరేష్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా ప్రపంచ స్థాయిలో ఖోఖో క్రీడలను న్యూఢిల్లీలో ఈనెల 13నుంచి 19 వరకు నిర్వహించనున్నారు. ప్రపంచంలోని 24 దేశాల వధ్య జరుగనున్న పురుషుల, మహిళల జట్లతో ఖోఖో ఆడించడానికి బాధ్యలతను అప్పగించినట్లు రవీందర్ తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో సెక్రటరీ మహేందర్‌రావు, రిఫర్ బోర్డు కన్వీనర్ సూర్యప్రకాష్, కొడిమ్యాల సీని యర్ క్రీడాకారులు లక్ష్మన్, కృష్ణంరాజు, డేవిడ్, జలేందర్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

నేషనల్ హైవే పనులను అడ్డుకున్న రైతులు



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

రామగిరి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదివారంపేట్ భూముల్లో నేషనల్ హైవే పనులను గురువారం రైతులు అడ్డుకున్నారు. నేషనల్ హైవే పనులకు సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించనిదే పనులు జరగనిచ్చేంది లేదని గ్రామస్థులు అడ్డుకున్నారు. కాగా ట్రెంచ్ పనులు సత్వరం చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం గ్రామానికి తహసీల్దార్ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్ఐ మహేష్, రవిశంకర్, పోలీసులు వెళ్లగా రైతులు అడ్డుకున్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రి కోసం స్థల పరిశీలన



ఎల్ఎండీలో స్థల పరిశీలన చేస్తున్న కేంద్ర బృందం

తిమ్మాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మహాత్మానగర్ ఎల్ఎండీ కాలనీలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసేందుకు ఎస్ఆర్ఎస్పికి చెందిన స్థలాన్ని కేంద్ర, రాష్ట్ర బృందం గురువారం పరిశీలించింది. జిల్లాలోని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈఎస్ఐ ఆసుపత్రి నెలకొల్పాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. కేంద్రం ఈఎస్ఐ ఆసుపత్రికి స్థలాన్ని కేటాయించాలని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పలు స్థలాలను ఎంపిక చేసి కేంద్రానికి నివేదిక అందజేయగా గురువారం కేంద్ర, రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఎల్ఎండీ కాలనీలో గల ఎస్ఆర్ఎస్పి స్థలాన్ని పరిశీలించింది.

అందుబాటులోకి అత్యవసర వైద్యం





- కరీంనగర్‌లో పూర్తి కావస్తున్న క్రిటికల్ కేర్ భవనం
- ప్రారంభానికి అధికారుల ఏర్పాట్లు

సుభాష్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం త్వరలో పూర్తి కానుండడంతో పేదలకు అత్యవసర వైద్యం అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం ఏదైనా సీరియస్ కేసు వచ్చినపుడు వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలకు రెఫర్ చేస్తున్నారు. స్థానికంగానే వైద్యం అందించాలని ప్రభుత్వం జిల్లా జనరల్ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్‌ను ఏర్పాటు చేసింది. క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభమైతే రోడ్డు ప్రమాదాలు, క్రిమి సంహారక మందులు తీసుకున్నవారు, కార్డియాలజీ, న్యూరోకు సంబంధించిన పేషంట్లకు ఇక్కడే చికిత్స అందించవచ్చు. ప్రస్తుతం కరీంనగర్‌లోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో వెంటిలేటర్ పడకలు 20 వర కు ఉన్నాయి. జిల్లా ఆసుపత్రిని వైద్య కళాశాలకు అనుబంధ ఆసుపత్రిగా మార్చగా ప్రస్తుతం జిల్లా జనరల్ ఆసుపత్రిగా కొన సాగుతోంది.

వైద్యులు, సిబ్బంది

క్రిటికల్ కేర్ సేవలు ప్రారంభించాలంటే స్పెషలిస్టులు, ఇతర వైద్యులు, సిబ్బంది అవసరం ఉంటుందని వైద్యాధికారులు తెలియ చేస్తున్నారు. క్రిటికల్ కేర్‌లో జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ, జనరల్ సర్జన్, అనస్తీషియా, న్యూరో సర్జన్, న్యూరో ఫిజీషియన్, కార్డియాలజీ, పీడియాట్రిక్ ఇతర విభాగాలకు సంబంధించిన స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టు వైద్యులు అన్ని విభాగాలకు కలిపి 50 మంది వరకు అవసరముంటుందని వైద్యాధికారులు తెలియ చేస్తున్నారు. వారితో పాటు అర్హత గల టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది కూడా అవసరం ఉంటుంది.

నిర్మాణానికి రూ.23.75 కోట్ల వ్యయం

పీఎం ఆయుష్మాన్ భారత్ నిధులతో రూ.23.75 కోట్ల అంచనా వ్యయంతో క్రిటికల్ కేర్ భవనాన్ని నిర్మిస్తున్నారు. దీనికి నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు 2023 మార్చి 3న శంకుస్థాపన చేశారు. భవనం దాదాపుగా పూర్తికావచ్చింది. దీంట్లో వెంటిలేటర్ పడకలు 50 వరకు ఏర్పాటు చేయవచ్చు. అందులో క్యాథ్‌ల్యాబ్ (గుండె సంబంధిత వైద్య సేవలు అందించడం)ను కూడా ఏర్పాటు చేసేలా భవనాన్ని నిర్మించారు. పూర్తిస్థాయి పరికరాలు, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేసినట్లైతే ఈ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావచ్చు.

క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటుకు..

క్రిటికల్ కేర్ భవనంలోనే కార్డియా లజీకి సంబంధించిన సేవలు కూడా అందించేందుకు అనుకూలంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అందుకోసం ఉస్మానియా నుంచి సంబంధిత వైద్య బృందం భవ నాన్ని పరిశీలించింది. ఈ బృందం క్యాథ్‌ల్యాబ్ ఏర్పా టు చేయవచ్చని తెలిపింది. అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కావాల్సి ఉంది. క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటైతే గుండె సంబంధిత చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రులు, హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. దాంతో ప్రజలకు ఆర్థిక భారం ఉండదు.

భవనం పూర్తి అయింది

డాక్టర్ వీరారెడ్డి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్



క్రిటికల్ కేర్ భవనం పూర్తికావచ్చింది. అందులో వైద్యులు, సిబ్బందిని నియమించాలి. క్రిటికల్ కేర్‌కు సంబంధించిన పరికరాలు రావాల్సి ఉంది. ప్రభుత్వం వాటిని కూడా సమకూర్చుతుంది. అన్ని పూర్తి అయితే క్రిటికల్ వైద్య సేవలు ప్రారంభించవచ్చు.



క్రిటికల్ కేర్ భవనం

తాటి, ఈత వనాల తొలగింపుపై గీత కార్మికుల ధర్నా

- కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

పెద్దపల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వందల తాటి, ఈతచెట్లను తొలగించడంపై గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల గీత కార్మికులు గురువారం కలెక్టర్ కార్యాలయానికి తాటి, ఈత కమ్మలతో తరలివచ్చి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. రామగుండం ఎన్టీపీసీ సోలార్‌ప్లాంట్, బూడిద చెరువు కోసం ప్రభుత్వం సేకరించిన భూమిలో పెద్ద ఎత్తున తాటి, ఈత వనాలున్నాయి. గీత కార్మికులకు నిర్వాహకులు సమాచారం ఇవ్వకుండానే తాటి, ఈతవనాన్ని తొలగించారంటూ పాలకుర్తి మండలం రాణాపూర్, కన్నాల, లక్ష్మీపూర్ గ్రామాలలోని గీత కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీతకార్మికులు మాట్లాడుతూ తాటి, ఈతచెట్ల వల్లను తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, తమకు సమాచారం ఇవ్వకుండా చెట్లను తొలగించరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ, రాత్రికి రాత్రే జేసీబీల సహాయంతో తాటి, ఈత వనాలను తొలగించి తమ గీతా వృత్తికి విఘాతం కలిగించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాటి, ఈత వనాలు తొలగించడంతో తమ జీవన ఉపాధి పూర్తిగా పోయిందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఆరెల్లి కొమురయ్య గౌడ్, బాలసాని ఈశ్వర్‌గౌడ్, మూల మల్లేశం గౌడ్, ఏగోళపు రాజయ్య గౌడ్, బాలగోని కుమార్‌గౌడ్, సముద్రాల కనకయ్య, నేరేళ్ల శ్రీనివాస్, బుర సదయ్య, తిరుపతిగౌడ్, కొండ్ర వెంకన్న, కే ప్రభాకర్, నాగభూషణం, రాజయ్య, ఎస్ రఘురాం, ఈ రాములు, ఎం రాజయ్య, బి సంపత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న గీత కార్మికులు

'శాతవాహన'కు ఎంఫార్మసీ కళాశాల మంజూరు

- వైస్ ఛాన్స్‌లర్ ఉమేష్ కుమార్

గణేశ్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయానికి ఎంఫార్మసీ కళాశాల మంజూరు అయినట్లు వైస్ ఛాన్స్‌లర్ ఉమేష్ కుమార్ తెలిపారు. గురువారం శాతవాహన విశ్వవిద్యాలయంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీసీగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే యూనివర్సిటీలో లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు కృషి చేశానన్నారు. ఎం ఫార్మసీ కళాశాలకు ఎల్ఎండీలో యూనివర్శిటీ పరిధిలో బీ ఫార్మసీ కళాశాలలో అనుమతి ఇప్పించామన్నారు. 2025 జూన్‌లో అడ్మిషన్లు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు రెండు జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎక్కువ ఉద్యోగాలు పొందేలా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థుల్లో, అధ్యాపకుల్లో క్రమశిక్షణ కలిగేలా బయోమెట్రిక్ విధానానికి శ్రీకారం చుట్టామని వీసీ తెలిపారు. 2025లో యూనివర్సిటీలో రెండవ కాన్వికేషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీలో రెగ్యులర్ సిబ్బంది కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. విద్యార్థులకు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలోనే శాతవాహన యూనివర్సిటీని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వరప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ ఉన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్ కుమార్

ఎస్‌యూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సుజాత



ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతకు నియామకపత్రం అందిస్తున్న వీసీ

జేశ్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం కళాశాల ఆఫ్ ఆర్ట్స్, సోషల్ సైన్స్ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతను, ఎస్‌యూ ఉర్దూ విభాగం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌కు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ జాఫార్‌జారిని నియమిస్తూ గురువారం వీసీ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివరాహ క్షేత్రంలో కల్యాణ మహోత్సవం



ఆదివరాహక్షేత్రంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కమాన్‌పూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేత్రం ఆవరణలోని కల్యాణ మండపంలో గురువారం స్వామివారికల్యాణం కన్నుల పండువగా జరిగింది. స్వామి వారి శ్రవణ నక్షత్రం రోజున ప్రతినెల మాస కల్యాణోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

హుజూరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): యాసంగి సాగు రైతన్న పెట్టుబడి కోసం రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. గురువారం హుజూ రాబాద్‌లో ఆయన విలేకరు లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు యాసంగి సీజన్ ప్రారంభమైన ఇప్పటి వరకు అందించకపోవడం విచారకరమన్నారు. ఎన్నికల హామీల్లో ఏడాదికి ఎకరాకు రూ. 15వేలు రైతు భరోసా కింద రైతులకు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అందించాల న్నారు. అలాగే కౌలు రైతులకు ఇస్తామన్న రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ. 12వేలు చెప్పిన హామీ ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25నుంచి 28వరకు జరిగే సీపీఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావే శంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వెల్మారెడ్డి రాజిరెడ్డి, మండల కార్య దర్శి కొప్పుల శంకర్, గుండేటి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగులో ఆటోబోల్తా.. పలువురికి గాయాలు

రామడుగు, జనవరి 2(ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద ఆటో బోల్తా పడగా పలువురికి గాయాలయ్యాయి. కరీంనగర్ నుంచి గురువారం రాత్రి గోపాలరావుపేటకు ప్రయాణికులతో వస్తున్న ఆటోకు రామడుగు పెట్రోల్ బంకు వద్ద పంది అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలు కాగా రాముడుగుకు చెందిన ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని 108లో కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ



ఉషు క్రీడలో పతకాలు సాధించిన సిరిసిల్ల విద్యార్థులు



సిల్వర్ మెడల్ సాధించిన ఆనంది



పారాక్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులు



యోగా పోటీల్లో రజత పతకాలను సాధించిన సిరిసిల్ల విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సీఎం కప్ వివిధ క్రీడా పోటీల్లో క్రీడాకారులు సత్తాచాటారు. గత సంవత్సరం డిసెంబరు 27 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మన జిల్లా క్రీడాకారులు వివిధ క్రీడల్లో పాల్గొని 31 పతకాలు కైవసం చేసుకున్నారని కరీంనగర్ జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి వి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించిన క్రీడల్లో మన జిల్లా క్రీడాకారులు జూడో విభాగంలో నాలుగు, యోగా పోటీల్లో నాలుగు, స్విమ్మింగ్ పోటీల్లో మూడు, సైక్లింగ్ పోటీల్లో రెండు, ఉషు పోటీల్లో రెండు, జిమ్నాస్టిక్స్‌లో ఒకటి, పవర్ లిఫ్టింగ్‌లో ఒకటి, హ్యాండ్‌బాల్ పోటీల్లో ఒకటి, అథ్లెటిక్స్ పోటీల్లో ఏడు, చదరంగ పోటీల్లో ఒకటి, రెజ్లింగ్ పోటీల్లో నాలుగు, మొత్తం 11 బంగారు, 12 రజత, 8 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారని తెలిపారు.

- గంభీరావుపేట: రాష్ట్రస్థాయి ఉషు పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఐదు పతకాలు సాధించారని సిరిసిల్ల జిల్లా కోచ్ విక్రమ్ గాంధీ తెలిపారు, గంభీరావుపేటలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం కప్-2024లో భాగంగా కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉషు క్రీడల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. సిరిసిల్ల, గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు జిల్లాకు ఐదు పతకాలు సాధించారన్నారు. అండర్-14 బాలుర విభాగంలో పి నిఖిలేష్ 33 కేజీ విభాగంలో కాంస్య పతకం, అండర్- 18 బాలికల విభాగంలో జి ప్రవళిక 52 కేజీ విభాగంలో కాంస్య పతకం, బి పూజ 60 కేజీ విభాగంలో కాంస్య పతకం, అండర్- 18 బాలుర విభాగంలో ఎల్ త్రిశాంత్ 50 కేజీ విభాగంలో కాంస్య పతకం, సీహెచ్ లోకేష్ 60 కేజీ విభాగంలో కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను డీవైఎస్‌వో అజ్మీర రాందాస్,కోచ్ విక్రమ్, ఫిజికల్ డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.
- కమాన్‌పూర్: హన్మకొండలోని జేఎన్ఎం స్టేడియంలో జనవరి 1న జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. 16 సంవత్సరాల విభాగం 600 మీటర్ల పరుగు పందెంలో కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది సిల్వర్ మెడల్ సాధించింది. ఆనంది ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. కోచ్ రమేష్, రవీందర్‌లతోపాటు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు ఆనందిని అభినందించారు.
- మానకొండూర్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ పారా క్రీడల్లో మండలంలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. జనవరి 1 నుంచి 2 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో డి. రిషిక డిస్కస్‌త్రోలో రెండవ స్థానం, వి. వర్షిని 100 మీటర్ల పరుగు పందెంలో 5వ స్థానం సాధించి ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన రిషిక, వర్షినిని మండల విద్యాధికారి మధుసుదనాచారి, ప్రిన్సిపాల్ పద్మశ్రీ, పిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్ అభినందించారు.
- సిరిసిల్ల టౌన్: సీఎం కప్-2024 రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన విద్యార్థులు సత్తాచాటి రజత పతకాలను సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకాలను సాధించిన వెలిచాల అర్విన్, స్వర్గం విష్ణుప్రసాద్‌ను జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అజ్మీరా రాందాస్ గురువారం సిరిసిల్ల పట్టణంలో అభినందించారు. ప్రధానో పాధ్యాయుడు చకినాల శ్రీనివాస్, ఏజేపీటీడబ్ల్యు ఆర్ఐఈ ప్రిన్సిపల్ కే శ్రీనాథ్ , యోగా కోచ్‌లు ఉప్పల శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణ అభినందించారు.

జాతీయస్థాయి చిల్డ్రన్స్ సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

సిరిసిల్ల రూరల్ : జాతీయస్థాయి చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ వైజ్ఞానిక ప్రదర్శనకు రాజన్నసిరిసిల్ల జిల్లా నుంచి పొన్నాల వినీల అనే విద్యార్థిని ఎంపికైంది. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న వినీల తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరంలో ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి ప్రదర్శనలో ఉంచనున్నారు. ప్రదర్శనలో తెలంగాణ నుంచి 13 మంది విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. దమ్మన్నపేట పాఠశాలకు చెందిన గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ మార్గదర్శకంలో పొన్నాల వినీల రూపొందించిన 'రుతు బంద్' అనే ఆవిష్కరణ ఎంపికయ్యింది. 'రుతుబంద్' అమ్మాయిలు పీరియడ్స్ సమయంలో ధరించే ప్యాడ్స్‌పై అవగాహన కల్పిస్తుంది.

బీఫార్మసీ పరీక్షల ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో అక్టోబరు, నవంబరు 2024లో నిర్వహించిన బీఫార్మసీ 1, 2, 3, 4, 5, 6వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ https://www.satavahana.ac.inలో అందుబాటులో ఉంచామని తెలిపారు.

ఎల్ఎల్ఎం పరీక్షల ఫలితాలు

గణేశ్‌నగర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నవంబరు 2024లో నిర్వహించిన ఎల్ఎల్ఎం రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎంవీ శ్రీరంగప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఫలితాలను శాతవాహన విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ https://www.satavahana.ac.inలో అందుబాటులో ఉంచామని తెలిపారు.

రేపు షూటింగ్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): యునైటెడ్ షూటింగ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్ సెయింట్ అల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో 4వ సీనియర్స్ జూనియర్స్ ఉమ్మడి జిల్లా సౌత్ జోన్ షూటింగ్ బాల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఫాజిల్ తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన వారిని ఈ నెల 7న హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల బాలబాలికలు, పురుషులు, మహిళలు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు జిరాక్స్ పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు కోసం భూసేకరణ

చిగురుమామిడి, జనవరి 2(ఆంధ్రజ్యోతి): గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా మండలంలోని ఉల్లంపల్లి, బొమ్మనపల్లి, సుందరగిరి, కొండాపూర్, చిగురుమామిడి గ్రామాల్లో గురువారం భూసేకరణ స్పెషల్ కలెక్టర్ కిరణ్‌ప్రకాష్ సర్వే భూముల పరిశీలన చేశారు. భూములు కోల్పోతున్న రైతులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా దరఖాస్తు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఆర్అండ్ఆర్, ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు ఉన్నారు.

దంపతుల మృతికి కారకుడైన నిందితుడి అరెస్ట్

ధర్మపురి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని రామయ్యపల్లె గ్రామానికి చెందిన దంపతులు కూస చంద్రయ్య (60), కూస భాగ్యమ్మ (55) మృతికి కారకుడైన మంచిర్యాలకు చెందిన నూలుకొండ అన్నుమాన్ అనే నిందితుడిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. ఈ నెల 1న అర్ధరాత్రి చర్చిలో ప్రార్థనలు ముగించుకుని వెళు తున్న దంపతులను అన్నుమాన్ కారుతో ఢీకొట్టడంతో దంపతులు మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు వివరించారు.

ఏబీ బర్దన్ వర్ధంతి

భగత్‌నగర్, జనవరి 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని బద్దం ఎల్లారెడ్డిభవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్దన్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుకొయ్యడ సృజన్‌కుమార్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, పైడిపల్లి రాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

రాయికల్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.10 వేలతో 13 కుర్చీలు, రేకుల షెడ్డు నిర్మాణానికి చేయూతను అందించారు. పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణి, పూర్వ విద్యార్థులు గోపాలకృష్ణ, గంగాధర్, సంతోష్, తిరుపతి, సతీష్, పాఠశాల తాజా మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని అధికారులు

ఇష్టానుసారంగా కార్యాలయానికి రాక

మెట్‌పల్లి టౌన్, జనవరి 2(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులు సమయ పాలన పాటించడం లేదు. ఉదయం 10-30 గంటలకు విధులకు హాజరు కావాల్సిన అధికారులు తీరిగ్గా 11 గంటల వరకు వస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. మున్సిపల్ కార్యాలయంలో పలు విభాగాలలో పని చేస్తున్న అధికారులు స్థానికంగా ఉండాలనే నిబంధనలు ఉన్నా అవే మీ పట్టించుకోవడం లేదు. మున్సిపల్ కార్యాలయంలో కొందరు స్థానికంగా ఉండి విధులు నిర్వహిస్తున్నారు. ఒకరిద్దరు స్థానికంగా ఉండటం లేదని తెలుస్తోంది. దీంతో పలు సమస్యల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలు అధికారుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ విషయమై కమిషనర్ మోహన్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సనాతన ధర్మాన్ని పాటించాలి

ప్రవచన కర్త డాక్టర్ మహేశ్వర్ శర్మ

కోరుట్ల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సనాతన ధర్మాలు పాటించాలని అవి మావన జీవన విధానానికి దిశా నిర్దేశం చేస్తాయని శృంగేరి శారద పీఠం పౌరాణిక ప్రవచన కర్త డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రవచన కర్త డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ భక్తులకు ప్రవచనాలను చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మంచాల జగన్, పడిగెల శ్రీనివాస్, మోటూరి రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ రావు, చంద్రమోహన్, వినోద్, శ్రీధర్, భానుమూర్తి, బట్టు హరికృష్ణ, మంచాల రాజలింగంలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలు నిలిపి వేయాలని ఆదేశం

కథలాపూర్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : తక్కళ్లపల్లిలోని ప్రవళిక ఫర్టిలైజర్ దుకాణంలో డీఏపీ, యూరియా విక్రయాలకు సంబంధించి ఫామ్స్ సక్రమంగా లేనందున ఎరువుల విక్రయాలు నిలిపివేయాలని యజమాని పంజాల రాములును ఆదేశించినట్టు ఏవో యోగిత తెలిపారు. గురువారం ఫర్టిలైజర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు ఆదుకాణంలో శుభ్రత కూడా కనిపించలేదన్నారు. ప్రతీ డీలర్ విధిగా రైతులకు తప్పనిసరిగా బిల్లులు అందించడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

'సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

ధర్మపురి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ టీపీయుఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు గురువారం వినతి పత్రాన్ని అందించారు. టీపీయుఎస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చి తక్షణమే వారికి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులతో సమానంగా గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసే విధంగా చొరవ చూపి సీఎం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీయుఎస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రమేష్, మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు..

(5వ పేజీ తరువాయి)

వ్యవసాయ యంత్ర పరికరాల ఉపయోగాలపై అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. మొదట వ్యవసాయ పరికరాలు, యంత్రాలతో జిల్లాలో సదుస్సులు నిర్వహించనున్నారు. వీటిలో పరికరాల ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు, నిపుణులు పాల్గొని వాటి ఉపయోగం, పనిచేసే విధానం, ధరలు, రాయితీ అంశాలపై వివరించనున్నారు. అదే సమయంలో అవసరమున్న వారి నుంచి దరఖాస్తులు తీసుకొని అర్హులకు ఇవ్వడానికి కసరత్తులు చేస్తున్నారు.

● అవసరం ఎక్కువే..

జిల్లాలో వ్యవసాయ యంత్ర పరికరాల అవసరం ఎక్కువగానే ఉంటుంది. మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్, గొల్లపల్లి, సారంగపూర్ తదితర మండలాల్లో పసుపు సాగు ఎక్కువగా చేస్తుంటారు. రాయికల్, మేడిపల్లి, బీమారం, కథలాపూర్, గొల్లపల్లి, మల్యాల, కొడిమ్యాల, వెల్గటూరు, ఎండపల్లి, బీర్‌పూర్, బుగ్గారం, ధర్మపురి తదితర మండలాల్లో మామిడి సాగు ఉంటుంది. వెల్గటూరు, ఎండపల్లి, గొల్లపల్లి, కథలాపూర్ తదితర మండలాల్లో పత్తి సాగు చేస్తుంటారు. అన్ని మండలాల్లో వరి సాగు, మొక్క జొన్న సాగు ఉంటుంది. వరి నాట్లు వేసేందుకు పలు పరికరాలు, పత్తితీత యంత్రాలు, మామిడి రైతులకు మామిడి కాయలు కోసే యంత్రాలు ఉపయోగపడుతాయి. గడ్డి కట్టే యంత్రాల వల్ల పశుగ్రాసం వృథా కాకుండా ఉంటుంది.



పసుపు ఉడికించే యంత్రం

సాంకేతికపై రైతుల దృష్టి..

సత్యంరెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు



వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలతో పాటు రైతులు వ్యవసాయ ఆధునిక పనిముట్లు ఉపయోగించేలా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. దీంతో రైతులు సాంకేతికతను వినియోగించుకొని మరింత ఉత్తమమైన ఫలితాలు పొందే వీలుంటుంది. ప్రభుత్వ ఆలోచనను స్వాగతిస్తున్నాం.

సాగు సులభతరం...

మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్, మెట్‌పల్లి



వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు వినియోగించడంతో సాగు సులభతరమవుతోంది. ట్రాక్టర్, పవర్ వీడర్, డ్రమ్ సీడర్‌వంటి అత్యాధునిక యంత్రాలు ఉపయోగించడంతో కూలీల కొరత, పెట్టుబడి తగ్గి వ్యవసాయం పెరుగుతోంది. ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయడం సంతోషకరం.

క్రీడల్లో గెలుపోటములు సహజం

కోరుట్ల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : క్రీడల్లో గెలుపోటములు సహజమని కేరళ ఇంగీష్ మీడియం పాఠశాల కరస్పాడెంట్ బారీ, రిటైర్డ్ పీఈటీ వెంకటరెడ్డి గంగాధర్ అన్నారు. గురువారం పట్టణంలో అయిలాపూర్ రోడ్డులోని కేరళా ఇంగ్లీష్ మీడియం ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో పోటీలను వారు ప్రారంభించారు. కేరళ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్‌ను డ్రాతో ముగించారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

'లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు'

జగిత్యాల అర్బన్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ఎవరైనా లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలోని జిల్లాల్లో స్కానింగ్ సెంటర్ల పనితీరును పర్యవేక్షిం చేందుకు కేంద్ర స్థాయి పీసీపీ ఎంపీ బృందం మూడు రోజుల్లో రానున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలకు లోబడి పని చేయాలని, ఆస్పత్రిలో అందరికీ కనబడే విధంగా తారిఫ్ జార్, లింగ నిర్ధారణ చేయడం శిక్షార్హం అనే బోర్డు అతికించాల్సిందిగా ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్‌లో పీసీపీ అండ్ డీటీ 1994 యాక్ట్ బుక్ ఉండా ల్సిందిగా ఆదేశించారు.

అలాగే ప్రతి నెల ఫామ్ ఎఫ్ ఆన్‌లైన్‌లో సమర్పించి 5వ తేదీ లోగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సిం దిగా ఆదేశించారు. ఆస్పత్రులకు వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

పంటలు ఎండిపోకుండా చూస్తా

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): పంట పొలాలు ఎండిపో కుం డా నీరు అందిస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని జైనా గ్రామంలో ఎండిపోయిన గోదావరి, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను గురువారం ఆయన పరిశీలించారు. జైనా గోదావరి ఎండిపోవడం వల్ల పంట పొలాలకు నీరందని పరిస్థితి, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు సక్రమంగా అంద కపోవటం గురించి సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని జైనా, రాజారం, దమ్మన్నపేట వరకు గోదావరి నదిలో నీరు లేదన్నారు. దీంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. గోదావరి నదికి విద్యుత్ మోటార్లు అమర్చి పంటలు పండించే రైతులు, లిఫ్ట్ ఇరి గేషన్ ద్వారా నీరు అందకపోవడం పట్ల తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వెంటను సంబంధిత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి ఎస్సారెస్పీ నుంచి గోదావరి నదిలోకి నీరు విడుదల చేయిస్తానన్నారు. జైనా వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణంలో కొంత తప్పు జరిగిందని, లోపలి వరకు విస్తరించేందుకు కృషి చేస్తాన న్నారు. రైతులు అధైర్య పడవద్దని మంత్రితో మాట్లాడి గోదావరి నది లోకి నీరు విడుదల చేయించి రైతులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, కౌన్సిలర్ జక్కు పద్మ -రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, ఏఎంసీ పాలకవర్గ సభ్యులు ఎన్నం మదుకర్‌రెడ్డి పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

సహకార సంఘం ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి రూరల్, జనవరి, 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు సమన్వయ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లత కు పీఎస్‌సీఎస్ డైరెక్టర్ కొమ్ముల రాజుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు.

మండలంలోని కోండ్రికర్ల, కోనరావు పేట, రామలచ్చ క్కపేట, ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామాలలోని రైతులకు సమీపంలో ఉండేందుకు జగ్గసాగర్ గ్రామంలో ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి పత్రం ద్వారా కోరామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మెట్లచిట్టాపూర్ పీఎస్‌సీఎస్ డైరెక్టర్లు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, రైతు నాయకులు గంగారెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, ఉన్నారు.

ముత్యంపేట సహకార సంఘం ఏర్పాటు చేయాలి

మల్యాల: మండలంలో నూతనంగా ముత్యంపేట వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు, నాయకులు అడిష నల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో నూతన సహకార సంఘాల ఏర్పాటు కోసం గురువారం సమావేశం నిర్వహించగా మల్యాల సింగిల్‌విండో చైర్మన్ రాంలింగారెడ్డి, వైస్ చైర్మన్ మ్యాక బుజ్జమ్మ, డైరెక్టర్ సంత ప్రకాష్‌రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, మ్యాక లక్ష్మన్ సహకార సంఘం ఏర్పాటుకు విన్నవించారు. ప్రస్తుతం మల్యాల సంఘం పరిధిలో మల్యాల, ముత్యంపేట, సర్వాపూర్, బల్వంతాపూర్, చర్లపల్లి, తాటిపల్లి ఉండగా నూతనంగా ముత్యంపేట, గుడిపేట, కొండగట్టు కలుపుకొని సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరారు. ముత్యంపేటలో 350 సభ్యత్వాలు ఉన్నాయని తెలిపారు.

సైబర్ మోసాల బారిన పడొద్దు

జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ మధుసూధన్

కొడిమ్యాల, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : సైబర్ మోసాల బారిన పడకుండ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మదుసూధన్ కోరారు. గురువారం మండలంలోని నమిళికొండ గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఫ్ఎల్సీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు, మెసేజ్‌లకు ఎవరూ స్పందించవద్దని కోరారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీ ఎవ్వరికి చెప్పవద్దన్నారు. ఎవ్వరైనా సైబర్ మోసాల బారిన పడి డబ్బులు కోల్పోతే వెంటనే సైబర్ క్రైంటోల్ ఫ్రీ నెంబర్ 1930కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అంతక ముందు ఇండియన్ బ్యాంక్ పూడూర్ శాఖా మేనేజర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖాతా కలిగి ఉండాలన్నారు. 18 నుంచి 70 సంవత్సరాల లోపు వారు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంకిషన్‌రావు, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, నరేష్, వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా..

జగిత్యాల: జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లతను గురువారం జిల్లా పంచాయతీ అధికారి, ఇన్‌చార్జి డీఆర్‌డీవో రఘువరన్ కలిశారు. పట్టణంలోని సమీకృత కలెక్టరేట్‌లో నూతన సంవత్సరం పురస్కరించుకొని అదనపు కలెక్టర్ లతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పలు అంశాలపై అదనపు కలెక్టర్ లతతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జగిత్యాల అర్బన్: తెలంగాణ గెజిటె డ్ అధికారుల సంఘం, ట్రెస్సా టేబుల్ క్యాలెండర్‌ను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు.

పెగడపల్లి : తెలంగాణ చేనేత ఐక్యవేదిక పెగడపల్లి మండల అధ్యక్షుడిగా బతికెపల్లి గ్రామానికి చెందిన ఎలగొండ వెంకటరమణను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్ నేత గురువారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. యువజన విభాగం మండల అధ్యక్షుడుగా నందగిరి గ్రామానికి చెందిన పన్నాటి గంగాధర్‌ను నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు గంగా మల్లేశం చేతుల మీదుగా గురువారం నియామకపు ఉత్తర్వులను అందుకు న్నారు.

మెట్‌పల్లిటౌన్ : అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులుగా నియామితులైన దొమ్మటి ప్రవీణ్, కార్యనిర్వహక అధ్యక్షులు గంగుల వివేక్ నూతనంగా నియామకం కాగా గురువారం పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో వారిని నాయకులు ఘనంగా సన్మానిం చారు. అంకతి భరత్ కుమార్, ఉజ్జగిరి శ్రీనివాస్, గంగాధర్, రమేష్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఏడేళ్లుగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన హోంగార్డు అంతయ్యను బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. హోంగార్డు అంతయ్య పదవి విరమణ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మెట్‌పల్లి డీఎస్పీ రాములు హాజరయ్యారు. సీఐ నిరంజన్‌రెడ్డి, పాల్గొన్నారు.

మల్లాపూర్ : ప్రతీ ఒక్కరు యోగపై దృష్టి సారించి ఆరోగ్యంతో ఉండాలని యోగ గురుజీ చిట్యాల బాలయ్య తెలిపారు. ఆయన ఆరోగ్య వంతంగా 105 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముత్యంపేట గ్రామంలోని వలువురు శిష్యులు సన్మానించారు.

మల్యాల: అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా మల్యాల మండలం తాటిపల్లికి చెందిన మెట్‌పల్లి అశోక్ నియమితులయ్యాడు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా తెడ్డు సురేశ్, కోశాధికారిగా బెక్కం శ్రీనివాస్ నియమితులయ్యారు. రాష్ట్ర నాయకులు కుమార్, విజయ్‌కుమార్, నారాయణ, రాజేశ్, సాగర్, గంగమల్లు, సంతోష్, శ్రీనివాస్, సుధాకర్, రాజు పాల్గొన్నారు

కొడిమ్యాల : జిల్లాలో జమియత్ అహేలే హదీస్ మజీద్ కమిటీల జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ రషీద్(జగిత్యాల)ను సభ్యులు గురువారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా షేక్ హుస్సేన్(తురుకకాశీనగర్), సయ్యద్ హైదర్(హుస్సేన్‌నగర్) కార్యదర్శిగా ఎస్.డి. సూఫియాన్, (ఎశ్వంతరావుపేట) కోశాధికారిగా ఎస్‌కె రఫీక్(తిర్మాలాపూర్)లను ఎన్నుకున్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ ఆదర్శ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సంఘ నూతన కార్యవర్గసభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అర్బన్, రూరల్ మండల సెర్ప్ అధికారులు, కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఎం గంగాధర్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

వెల్గటూర్: పీఆర్టీయు టీఎస్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలండ ర్‌ను ఎంఈవో ప్రభాకర్ ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు నర్సింగం, ఉపాధ్యక్షుడు వేంకటేశ్వరరెడ్డి, విమలాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, జయశ్రీ, సుజనవేని పాల్గొన్నారు.

జగిత్యాల అర్బన్ : జగిత్యాల టీఎన్ జీవోలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆయన స్వగృహంలో గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లాను ముందు వరుసలో ఉంచాలన్నారు.

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఈదుల లక్ష్మణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గురువారం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా సుద్దాల శ్యామ్, కోశాధికారిగా మారంపెల్లి రమేష్, కార్యదర్శిగా వడ్లూరి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా సీపెల్లి లచ్చయ్య, మారంపెల్లి నరేష్, ఉప్పుగండ్ల ఆనందం, గడ్డం నర్సయ్య, పంగ సురేష్, వడ్లూరి రాజేశం, రాజేశం, వడ్లూరి గంగరాజంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

● మండలంలోని భూపతిపూర్ అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షుడిగా కొమ్ము దిలీప్ కుమార్ ఎన్నికయ్యారు. భూపతిపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా మగ్గిడి గంగరాజం, క్యాషియర్‌గా కేజీ రామ్, కాయితి నారాయణ, కార్యవర్గ సభ్యులుగా కొమ్ము ప్రసాద్, నర్సయ్య, అంజయ్య, రాజం, మురళి ఎన్నికయ్యారు.

జగిత్యాల అర్బన్: జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆదర్శ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంఘం కార్యవర్గ సభ్యులు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిశారు. ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. మాజీ సర్పంచ్ చెరుకు జాన్, సత్తిరెడ్డి, రాజిరెడ్డి, వంశీ బాబు, సంఘం అధ్యక్షుడు గంగన్న, ఉపాధ్యక్షులు రాజేష్ ఉన్నారు

పెగడపల్లి : వెంగళాయిపేట గ్రామానికి చెం దిన ఆత్మకూరి చంద్రయ్య తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుని వారం రోజుల క్రితం పెగడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టర్ ద్వారా పట్టుకుని గురువారం చంద్రయ్యకు ఫోన్‌ను ఎస్ఐ రవి కిరణ్ అందజేశారు.